## ఎన్టీపీసీకి భారీ పెనాల్టీ



శెనార్తి మీడియా, గోదావరిఖని

రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టిన ఎన్టీపీసీ సంస్థపై మున్సిపల్ శాఖ భారీగా చర్యలు తీసుకుంది. మొత్తం ఆరు చోట్ల అనుమతి లేకుండానే నిర్మాణాలు చేపట్టినందుకు ఏప్రిల్ 2న ఎన్టీపీసీకి రూ.99.28 కోట్ల పెనాల్టీ విధించినట్లు అధికారులు ప్రకటించారు. ఈ విషయాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర విద్యుత్ శాఖ మంత్రికి తెలియజేశారు. అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ లేఖపై స్పందించిన కేంద్ర మంత్రి, ఎన్టీపీసీ అధికారులను మందలించినట్లు సమాచారం. తాజాగా ఎన్టీపీసీ అధికారులు జిల్లా కలెక్టర్‌ను కలిసి, భవన నిర్మాణాలకు అనుమతులు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు, పెనాల్టీ చెల్లించనున్నట్లు తెలిపారు.రామగుండం ప్రాంత అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు కేటాయించేలా ఎన్టీపీసీపై ఒత్తిడి తెస్తామని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. విద్యుత్ కర్మాగారంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భూ భారతిపై అవగాహన కల్పించాలి



శెనార్తి మీడియా, కరీంనగర్

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్లతో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలను సంకలనం చేసి భూభారతి చట్టాన్ని రూపొందించామని తెలిపారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 17వ తేదీ నుంచి మండలాల వారీగా సదస్సులు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రెవెన్యూ అధికారులు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సదస్సుల వేదికల వద్ద వేసవిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్‌తో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఫోన్ ను అప్పగించిన యువకుడు



శెనార్తి మీడియా, బెల్లంపల్లి (మంచిర్యాల)

బెల్లంపల్లి పట్టణానికి చెందిన బొప్పు లక్ష్మీనారాయణకు దొరికిన ఐఫోన్‌ను మంగళవారం తాళ్లగురజాల పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్ఐ చుంచు రమేష్ తెలిపారు. రూ.లక్ష విలువైన ఈ ఫోన్‌ను నిజాయితీగా పోలీసులకు అప్పగించడాన్ని అభినందించిన ఎస్ఐ, దీనిని యజమాని సిహెచ్ శ్రీకాంత్‌కు అప్పగించినట్లు చెప్పారు. లక్ష్మీనారాయణ చేసిన ఉదారాన్ని ప్రశంసించారు.

## ఠాణా మెట్లుఎక్కిన మాజీ ప్రజా ప్రతినిధి




శెనార్తి మీడియా, శంకరపట్నం

శంకరపట్నం మండలం రాజాపూర్ మాజీ ఎంపిటిసి ఆసరా ఐలయ్య కొడుకు కోడలు తిండి పెట్టడం లేదని మంగళవారం రోజున కేశవపట్నం పోలీసుల్ని ఆశ్రయించారు. రాజాపూర్ గ్రామంలో ఎంపీటీసీగా పనిచేసిన ఆసరి ఐలయ్య భార్య సారమ్మ, చిన్న కొడుకు గణపతి చనిపోయాడు. కాగా పెద్ద కొడుకు సదయ్య కోడలు ఇంట్లో ఉండకుండా తిండి పెట్టడం లేదని పోలీసులకు గోడు వెళ్ళబోసుకున్నాడు. కొడుకు కోడలిపై కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా గ్రామానికి ప్రజాప్రతినిధిగా వివరించిన కొడుకు కోడలు తిండి పెట్టకుండా మానసిక క్షోభకు గురిచేసి దీన స్థితికి చేయడం విశేషం

# క్యాతనపల్లిలో 12 ఏళ్ల కల సాకారం

- రైల్వే బ్రిడ్జికి శుభారంభం



శెనార్తి మీడియా, మంచిర్యాల

దశాబ్దకాలంగా ప్రజలు ఎదురుచూసిన క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ) ఎట్టకేలకు ప్రారంభమైంది. రూ.35 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ బ్రిడ్జిని సోమవారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ.. 12 ఏళ్ల ప్రజల కష్టాలు తీరిన ఈ రోజు నా జీవితంలో మరచిపోలేని రోజు. గత ప్రభుత్వం ఈ బ్రిడ్జిపై పట్టించుకోకపోయినా, నేను ఎంపీగా ఉన్నప్పుడు నిధులు మంజూరు చేయించాను. ఇప్పుడు ఎమ్మెల్యేగా విజయం సాధించి, ఆ పనిని పూర్తి చేయడం గర్వకారణం అన్నారు. నియోజకవర్గంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తున్నామని, చెన్నూరులో నీటి సమస్యను కూడా త్వరలో తీర్చనున్నట్టు తెలిపారు.ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా బ్రిడ్జి కోసం ఎదురుచూశారు. ఎన్నికల ప్రచారం సమయంలో ఇదే గేటు వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన మరువలేం. ఇప్పుడు ఈ ఫ్లైఓవర్ ప్రారంభించటం సంతోషంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ, సింగరేణి రిటైర్డ్ కార్మికులకు రూ.10 వేల పెన్షన్ కోసం కూడా పోరాడతానని హామీ ఇచ్చారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సంక్షేమం పారదర్శకంగా అమలవుతోంది

- ఎంపీ వంశీకృష్ణ



శెనార్తి మీడియా, మంచిర్యాల

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పారదర్శకంగా అమలు చేస్తున్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం క్యాతనపల్లిలో రవీంద్రఖని–మంచిర్యాల రైలు మార్గంపై నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానందతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... వాహనదారులకు సురక్షితమైన ప్రయాణం, నిరంతర రాకపోకలకు ఈ బ్రిడ్జ్ తోడ్పడుతుంది. ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఎంపీగా గెలిచిన మూడు నెలల్లోనే ఈ వంతెన ప్రారంభించడం సంతోషంగా ఉంది అన్నారు. అంతేకాకుండా, పేదలకు ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, నిరుద్యోగులకు 'రాజీవ్ యువ వికాసం' ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బ్రిడ్జ్ ద్వారా రాకపోకలు సులభతరం కానున్నాయి. భద్రత దృష్ట్యా సూచికల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపడతాం," అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో తాగునీరు, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధికి రూ.27 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.అర్హతల ప్రకారం మాత్రమే ఇండ్ల పట్టాలు, కొత్త రేషన్ కార్డులు, పథకాల ప్రయోజనాలు కల్పిస్తున్నామని, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

# బీఆర్ఎస్ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

శెనార్తిమీడియా,శంకరపట్నం

శంకరరపట్నం మండల పరిధిలోని వంకాయ గూడెం గ్రామంలో మాధవ సాయి గార్డెన్లో మంగళవారం రోజున బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే రసమయ బాలకిషన్ ఆవిష్కరించారు. ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు శంకరపట్నం మండలం నుండి 2000 మంది తరలిరావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడం లేదని ఇరవై నెలలో ఆ పార్టీకి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంటా మైపాల్ మాజీ జెడ్పిటిసిలు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి పొద్దుటూరి సంజీవరెడ్డి సర్పంచ్ ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి చౌడమల్ల వీరస్వామి కాటం వెంకట రమణారెడ్డి, చుక్కల రవి,మోరె శ్రీనివాస్, మేడుదుల అయిలయ్య, నేలవేణి మహేష్, నరసింహారెడ్డి, నూనె శ్రీనివాస్ నూనె రాజయ్య, తాజా మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.





# మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

- ఆపరేషన్ కాగారును వెంటనే ఎత్తివేయాలి
- సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి

శెనార్తి మీడియా,శంకరపట్నం



సిపిఐ ఎంఎల్ మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని సామాజిక కార్యకర్త కొరిమి వెంకట స్వామి అన్నారు. మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. మావోయిస్టులు ఈ రాజ్యాంగం పట్ల విశ్వాసాన్ని ప్రకటించినందున ఈ చర్చలు జరపడం సరి అయిన చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనా ప్రభుత్వాలకు మనుషులను చంపే అధికారం ఎవరికి లేదని ఆయన తెలిపారు. ఎవరు తప్పు చేసినా చట్టం ప్రకారం శిక్షించవలసిందేనని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి నిర్ణయంతో ఈ చర్చలు జరపాలని వెంకటస్వామి కోరారు.భారత ప్రభుత్వం శాంతి భద్రతల సమస్య లాగానే చూస్తుందని అందుకే వారిని అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు దోపిడి ఉన్నంతకాలం నక్సలైట్ల కార్యకలాపాలు సాగుతూనే ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. వారి సమస్యను సానుభూతి తోటి పరిష్కరించినప్పుడే సమస్య తగ్గించవచ్చని ఆయన అన్నారు. దేశంలో అందరికీ కూడు,గూడు,విద్య,వైద్యం, దొరుకుతే నక్సలైట్లతో కలిసి అడవిలో బ్రతకడానికి ఎవరు ఇష్టపడరని ఆయన స్పష్టం చేశారు. మావోయిస్టులతో చర్చలకు తక్షణమే తగిన వాతావరణం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగారును వెంటనే ఎత్తివేయాలని,చతిస్గడ్ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆదివాసిల అనిచివేత వెంటనే ఆపాలని ఆయన కేంద్ర ప్రభుత్వంపై వెంకటస్వామి డిమాండ్ చేశారు.

## పురపాలక కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



శెనార్తి మీడియా, మంచిర్యాల

మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి పురపాలక కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియ, రిజిస్టర్లను పరిశీలించారు. అభివృద్ధి పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పురకమిషనర్ తో మాట్లాడుతూ.. అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎండల దృష్ట్యా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ద్వారా సురక్షిత త్రాగునీరు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టి, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని అన్నారు.

## వివిధ కేసుల్లో తొమ్మిది మంది బైండోవర్



శెనార్తి మీడియా, మంచిర్యాల

మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రంలో పేకాట, గంజాయి కేసుల్లో పట్టుబడ్డ తొమ్మిది మందిని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. పేకాడుతున్నప్పటికీ, గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ ఉత్సవాలు




శెనార్తి మీడియా, మంచిర్యాల

మంచిర్యాల జిల్లా నస్పూర్ విద్యానగర్‌లోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు స్కూల్ ప్రిన్సిపాల్ దేవన్న తెలిపారు. విద్యతో పాటు విద్యార్థుల బహుముఖ అభివృద్ధి కోసం చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు, కరాటే, యోగా వంటి కార్యకలాపాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్నట్టు తెలిపారు. వేసవి సెలవుల సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పిల్లలు బహిరంగంగా తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు ఆటో డ్రైవర్ల విరాళం



శెనార్తి మీడియా, రామగుండం

బిఆర్ఎస్ పార్టీ 25ఏళ్ల రజతోత్సవ సభకు రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ తరపున 50 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళం బిఆర్టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ రామగుండం శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం లో ఆటో డ్రైవర్లు ఆనందంగా జీవించారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారి పరిస్థితి ఆందోళనంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం నియోజకవర్గం ఆటో డ్రైవర్లందరిని ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న జరిగే సభకు హాజరుకావాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు నీలారపు రవి, రేణిగుంట్ల సురేష్, ఆయుధాల సదానందం, పసుపుల విజయ్ కుమార్, మాతంగి సురేష్, కనుకుంట్ల రాజేందర్, రమేష్, నారమళ్ళ అనిల్, నేతగాని శ్రీనివాస్, అన్నారపు నరేందర్, రాచర్ల రవీందర్ పాల్గొన్నారు.